తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం-16- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 81 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెడతాం




- ఆర్థిక భారాన్ని అధిగమించి రాష్ట్ర సమగ్రాభివృద్ధే మా లక్ష్యం
- రైతులు, మహిళలు, యువత భవిష్యత్తు కోసం చారిత్రాత్మక నిర్ణయాలు
- అభివృద్ధి–సంక్షేమం ద్విముఖ విధానంతో తెలంగాణకు కొత్త చరిత్ర
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలుస్తాం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్న సీఎం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు.

మిగతా 2లో

## పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం

- హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం
- పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ :

నిర్వహిస్తోన్న హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. అపోహలు, అనుమానాలను దాటుకుకుని రాష్ట్ర అభివృద్ధిలో ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని సీఎం చెప్పారు. అపోహలు సృష్టించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకోవాలనుకునేవారికి కనువిప్పు కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నానని సీఎం తెలిపారు. ప్రభుత్వం పాలసీ, కన్‌స్ట్రక్షన్ రెండూ.. రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి అని సీఎం అన్నారు.

మిగతా 2లో





## నీరు, రక్తం కలిసి ప్రవహించే ప్రసక్తే లేదు

- ఆపరేషన్ సిందూర్‌లో సైనికుల వీరతకు మోడీ ప్రశంస
- పాక్ ఉగ్రవాదంపై కఠిన హెచ్చరికలు
- సింధూ జలాల ఒప్పందంపై స్పష్టమైన వైఖరి
- ఆత్మనిర్భర్ భారత్‌తో టెక్నాలజీ & పరిశ్రమల ప్రగతి

న్యూఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు):

సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని ప్రదాని నరేంద్ర మోడీ తెలిపారు. కోట్ల మంది త్యాగాలతో స్వాతంత్ర్యం వచ్చిందని, 140 కోట్ల మంది సంకల్ప పండుగ ఇది అని పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. అనంతరం జాతినుద్దేశించి మోడీ ప్రసంగించారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ హీరోలకు తాను సెల్యూట్ చేస్తున్నానని, మన సైనికులు ఊహకందని విధంగా శత్రువులను దెబ్బతీశారని, పహల్గామ్‌లో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పామన్నారు. భార్య ముందే భర్తను చంపేశారని,

మిగతా 3లో

### రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్.. హాజరైన సీఎం

హైదరాబాద్ :

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గురువారం ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు.

2లో



## అక్రమ సరోగసీ, ఎగ్ డొనేట్ చేస్తున్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్‌లో ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు మొత్తం 8 మంది అరెస్ట్**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అక్రమ సరోగసీకి పాల్పడుతున్న వ్యక్తుల్ని, ఎగ్ డొనేట్ చేస్తున్న వారిని అరెస్ట్ చేశామని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లో ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు మొత్తం 8 మంది కమర్షియల్ సరోగసీ, అక్రమ ఎగ్ ట్రేడింగ్ చేస్తూ పట్టుబడ్డారని డీసీపీ తెలిపారు. పిల్లలు లేని జంటలను టార్గెట్ గా చేసుకుని నిందితులు 15 20 లక్షలు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు.

మిగతా 2లో



### ఈసీని మేనేజ్ చేస్తే అన్ని సీట్లే ఎందుకు వస్తాయి

- తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

2లో



## పరిపాలన చేతగాక కేసీఆర్‌పై అభాండాలు

- మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించిన కేటీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ముఖం బాగా లేక అద్దం పగలగొట్టినట్టు, పరిపాలన చేతగాక కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. కరోనా సమయంలో రూపాయి ఆదాయం లేకపోయినా, ఒక్క సంక్షేమ పథకం కూడా ఆగలేదు. రైతుబంధు, కల్యాణలక్ష్మి, పెన్షన్లు, ధాన్యం కొనుగోలు ఆగలేదు. హైదరాబాద్‌లో రోడ్లు కూడా వేశాం. సమర్థవంతమైన నాయకుడు ఉన్నాడు కాబట్టే ఆదాయం లేకపోయినా సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల మాదిరిగా పరుగులు పెట్టించాం.




'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్టు, ఈ రోజు ఆదాయం ఉంది, అద్భుతమైన రాష్ట్రం ఉంది,

మిగతా 2లో



### త్యాగాల చరిత్ర లేని బీజేపీ

- రాహుల్ గాంధీ కుటుంబ నేపథ్యంపై బీజేపీ విమర్శలు.. స్పందించిన జగ్గారెడ్డి
- రాహుల్ గాంధీది కశ్మీరి బ్రాహ్మణ కుటుంబమని వ్యాఖ్య
- బీజేపీ నేతలు సోనియా, రాహుల్ గురించి మాట్లాడటం విడ్డూరమన్న జగ్గారెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల కుటుంబ నేపథ్యంపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం కశ్మీరీ బ్రాహ్మణ కుటుంబమని తెలిపారు.

మిగతా 3లో

### ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

- ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు
- సీఎం చేతుల మీదుగా కార్యక్రమం
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి డేట్ ఫిక్స్
- పూర్తయిన ఇళ్లను ప్రారంభించనున్న సీఎం రేవంత్

2లో



శనివారం-16- ఆగస్టు 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక








# ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెడతాం

(మొదటి పేజీ తరువాయి)

1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదుల తోనే నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు.

**ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు. గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ్డామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విత్తనాలు వేసేనాటికే రైతుల ఖాతాల్లో రైతుభరోసా ఇచ్చామని, పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశామని తెలిపారు. రైతు పండిరచిన చివరిగింజ వరకు ధాన్యం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్న సీఎం ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించామని సగర్వంగా చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, కోయిల్‌సాగర్‌తో వరి పండిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు వారికి సొంతింటి కలను దూరం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్‌ఏలోనే ఉందని, సామాజిక కుల, ఆర్థిక, రాజకీయ, విద్య సర్వేను ఒక యజ్ఞంలా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సామాజిక సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేశామని, మార్చి 2న బిల్లులు తెచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకుండా చూడటం వల్లే మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నాయకుల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు కొంతకాలం అనుమానాలు, అపోహలకు తావిస్తుంది. పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది.. మాది. రాజకీయ నాయకులు సృష్టించే అపోహలకు మీరు ఊతం ఇస్తే నష్టపోయేది మీరే. అలాంటి అపోహలను తొలగించడానికే ఇక్కడికి వచ్చా. ఇతర దేశాల ప్రతినిధులను ఇక్కడ పెట్టుబడులకు ఆహ్వానించే మేము ఇక్కడే ఉన్న మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం?' అని సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖుల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పెట్టుబడుల విషయంలో మీకే మా మొదటి ప్రాధాన్యత అని క్రెడయ్ నిర్వాహకుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి.. 'నేను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని. కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న విశాల దృక్పథం ఉన్న వాడిని కాదు. సమాజ శ్రేయస్సు కోసమే నేను ఆలోచిస్తా.. అందుకే మీరు అడిగిన కొన్నింటికి నేను అంగీకరించకపోవచ్చు.. నేను ఎప్పటికీ మీకు ఆ రకంగా సహకరించను.. పారదర్శక విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధికి సహకరించేందుకు నాకు అభ్యంతరం లేదు.' సీఎం క్లారిటీ ఇచ్చారు.



# ఈసీని మేనేజ్ చేస్తే అన్ని సీట్లే ఎందుకు వస్తాయి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూరత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు.

ఓట్లు గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. మైనారిటీలు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్.. హాజరైన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు మంత్రి వర్గ సహచరులను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పేరు పేరున పరిచయం చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన నేతల వద్దకు వెళ్లి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. ఇక బీజేపీ ఎంపీలు కె. లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావును సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మరోవైపు.. ఈ కార్యక్రామనికి బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఒక్క ప్రజాప్రతినిధి సైతం హాజరు కాలేదని తెలుస్తుంది.



# అక్రమ సరోగసీ, ఎగ్ డొనేట్ చేస్తున్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి అలియాస్ లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా పని చేసిన అనుభవం ఉందని .. గత అనుభవంతో సులభ పద్ధతిలో డబ్బులు సంపాదించాలని అక్రమ సరోగసి విధానానికి తెరలేపి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని డీసీపీ తెలిపారు. లక్ష్మి రెడ్డి కుమారుడు 2 నిందితుడు నరేందర్ రెడ్డి లో కెమికల్ ఇంజనీరింగ్ చదివాడని, అమ్మకి తోడుగా ఈ వ్యాపారంలోకి దిగాడని డీసీపీ చెప్పారు. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను టార్గెట్ గా చేసుకుని ఎగ్ డొనేట్ చేయించడంతోపాటు, సరోగసికి ఒప్పిస్తున్నారని, నిందితుల దగ్గర నుంచి 6.47 లక్షల నగదు, లెనోవో ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సిరంజీలు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, హెగ్డే హాస్పిటల్ కేస్ షీట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వీళ్ళిద్దరూ కొన్ని హాస్పిటల్స్ కు ఏజెంట్లకు పనిచేస్తున్నారని డీసీపీ తెలిపారు. సరోగసీ రెగ్యులేషన్ యాక్ట్, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ యాక్ట్, యాక్ట్ కింద కేసు నమోదు చేసి నిందితుల్ని అరెస్ట్ చేశామన్నారు.



# పరిపాలన చేతగాక కేసీఆర్‌పై అభాండాలు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ వేసిన అద్భుతమైన ప్లాట్‌ఫామ్ ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదు. డబ్బులు కూడబెట్టుకొని ఢిల్లీకి మూటలు పంపాలన్న ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన రేవంత్ రెడ్డికి లేదు అని కేటీఆర్ విమర్శించారు. తలసరి ఆదాయంలో దేశంలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణను నంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చింది కేసీఆర్ నాయకత్వం కాదా? "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు" అన్న అపనమ్మకాన్ని పోగొట్టి, ఆడబిడ్డలు సర్కారు దవాఖానాల్లో కేసీఆర్ కిట్లు తీసుకొని పండంటి బిడ్డలకు జన్మనిచ్చిన సంగతి వాస్తవం కాదా? మాతా శిశు మరణాలను తగ్గించి ఆరోగ్య రంగంలో 14వ స్థానం నుంచి మూడో స్థానానికి తెలంగాణ వచ్చిన మాట వాస్తవం కాదా? ఐటీ రంగం, పరిశ్రమలు, వ్యవసాయం, ఆరోగ్యం ఇలా ఏ రంగం తీసుకున్నా కేసీఆర్ నాయకత్వం అద్భుతాలు సృష్టించింది. అలాంటి కేసీఆర్ గురించి మహేంద్ర సమగ్రంగా, అద్భుతంగా రాశారు. ఇందులో కేసీఆర్ బాల్యం, చదువు, రాజకీయాలు, ఉద్యమం, పదేళ్ల పాలన విజయాలు ఉన్నాయి. పదేళ్లు మనం శక్తియుక్తులన్నింటినీ తెలంగాణ నిర్మాణం మీద పెట్టాం. మనం చేసిన పోరాటాన్ని, తెలంగాణ గొప్పతనాన్ని చెప్పుకోలేకపోయాం. కాళోజీ, జయశంకర్, కేసీఆర్‌తో పాటు మరెందరో తెలంగాణ పోరాట యోధుల జీవిత చరిత్రలను నేటి యువతకు తెలిసేలా పుస్తకాలు, ఆడియో, వీడియో రూపాలను తీసుకురావాలి అని కేటీఆర్ సూచించారు.

# ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

- **సీఎం చేతుల మీదుగా కార్యక్రమం**
- **ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి డేట్ ఫిక్స్**
- **పూర్తయిన ఇళ్లను ప్రారంభించనున్న సీఎం రేవంత్**
- **నియోజకవర్గాల్లో కార్యక్రమం ప్రారంభించనున్న ఎమ్మెల్యేలు**

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిర్మాణాలు పూర్తైన ఇళ్లలో ఈ నెలఖారులోగా లబ్ధిదారులకు ప్రవేశాలు చేసేలా గృహనిర్మాణ శాఖ సన్నాహాలు చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుకొండ మండలం బెండలపాడులో 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సరాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. అనంతరం మిగిలిన చోట్ల స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 44 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 4వేల ఇళ్ల పనులు చివరి దశకు చేరుకున్నాయి. వీటిలో సాధ్యమైనన్ని ఇళ్లను నెలాఖరు లేగా పూర్తి చేసి ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు.



రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ మినహా మొత్తం 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 3.13 లక్షల మంజూరు పత్రాలు జారీ చేశారు. వాటిలో 1.96 లక్షల గ్రౌండిరగ్ అయ్యాయి. పునాది దశలో 85వేలు, గోడ దశలో 10వేలు ఉండగా 98,969 (26.85శాతం) ఇళ్లు పురోగతిలో ఉన్నాయి.


మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారులకు తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా ఇళ్ల పురోగతి, బిల్లుల మంజూరుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో తెలుసుకునేలా వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయనున్నారు. అందుకు ఈ నెల 9వ తేదీ నుంచి పలు మార్పులు చేస్తూ వచ్చింది. దీని ప్రకారం లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ ఇళ్ల గురించి పూర్తి సమాచారాన్ని ఇంట్లోనే ఉండి తెలుసుకోవచ్చు. ఇంకా ఆ వివరాన్నీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో అందుబాటులో ఉంటాయి. దీంతో ఎవ్వరైనా సమాచారాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు.

పలు జిల్లాల్లో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇప్పటివరకు మొదటి దశకు సంబంధించి బిల్లులు ఖాతాల్లో జమకాలేదు. దీంతో వారు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారు. ఇందిరమ్మ ఇంటిని రద్దు చేశారా? సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచాయా అన్న వివరాలు తెలియక అయోమయానికి గురవుతున్నారు. అప్పులు చేసిన ఇళ్లను ప్రారంభించిన వారు ఆవేదనకు గురవుతున్నారు. బిల్లులు రాక, ఇళ్లు పూర్తవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే లబ్ధిదారులు బ్యాంకు వివరాలు తప్పుగా ఇవ్వడం, ఖాతాలు ఇన్‌యాక్టివ్‌గా ఉండడం వంటి తదితర కారణాలతో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అధికారులు గుర్తించారు. అందుకే ఇలాంటి విషయాలు లబ్ధిదారులు తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లో మార్పులు చేశారు. లబ్ధిదారులు తమ ఫోన్, ఆధార్, రేషన్ కార్డు, అప్లికేషన్ నంబర్లలో దేనితోనైనా లాగిన్ అయి వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో ఇంటి నిర్మాణ బిల్లులు ఎక్కడ పెండిరగులో ఉంది ఏ అధికారి పర్యవేక్షిస్తున్నారు వంటి వివరాలు ఆన్‌లైన్‌లో సులువుగా తెలిసిపోతుంది.



# నీరు, రక్తం కలిసి ప్రవహించే ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)



పిల్లల ముందే తండ్రిని చంపేశారని పాక్ ఉగ్రవాదులు మతాన్ని అడిగి మరీ మారణహోమం సృష్టించారని ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపామని తెలియజేశారు. మన సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చాం.. పాక్‌లోకి చొచ్చుకెళ్లి మరీ మన జవాన్లు ముష్కరులను మట్టుబెట్టారని, మన సైన్యం ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిందని ప్రశంసించారు. ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చేవారిని తాము వేర్వేరుగా చూడటంలేదని ఘాటుగా స్పందించారు. అణుబాంబు బెదిరింపులను సహించేదిలేదని, ఎన్నో ఏళ్లుగా అణుబాంబుల పేరిట బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, ఇకపై ఎవరి బ్లాక్‌మెయిల్ నడవదని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడితే ధీటుగా జవాబిస్తామని హెచ్చరించారు. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుందని, లక్ష్యాన్ని చేరే సమయాన్ని కూడా సైన్యమే నిర్దేశిస్తోందని మోడీ వివరించారు. మళ్లీ చెబుతున్నా నీరు, రక్తం కలిసి ప్రవహించే ప్రసక్తే లేదని, సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదని, సింధూ జలాలను భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదని పిఎం స్పష్టం చేశారు. నీటి కొతర ఉన్న ప్రాంతాలకు సింధూ జలాలు తరలిస్తామని, సింధు జలాలపై సంపూర్ణాధికారం భారత్‌ది అని, భారత్ రైతులదని, సింధూ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్ ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి, ఇది టెక్నాలజీ శతాబ్దం, సెమీకండక్టర్ ప్రాజెక్టులు ముందుకు తీసుకెళ్తున్నాం, ఇప్పటికే 4 ఇండస్ట్రీలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాం, సౌర విద్యుత్ సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాం, జల విద్యుత్ ప్రాజెక్టులు పెంచాం, అణువిద్యుత్‌లో ప్రైవేట్ సెక్టార్‌ను ఆహ్వానించాం, సముంద్రంలో చమురు వెలికితీతకు యత్నిస్తున్నాం, అంతరిక్ష రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం, అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌లు వచ్చాయి, ప్రపంచానికి ఫార్మా క్యాపిటల్‌గా భారత్‌కు పేరు ఉంది, వ్యాక్సిన్ల తయారీలో సత్తా చాటుతున్నాం' అని ప్రధాని మోడీ తెలియజేశారు.

# త్యాగాల చరిత్ర లేని బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నేతలు సోనియా, రాహుల్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. గాంధీ కుటుంబంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. త్యాగాల చరిత్ర లేని బీజేపీ త్యాగాల కుటుంబంపై నిందలు వేయడమేమిటని ఆయన ప్రశ్నించారు.

మోదీ, అమిత్ షా కుటుంబాల పెద్దలను అడిగితే గాంధీ కుటుంబం గొప్పతనం తెలుస్తుందని ఆయన అన్నారు. ధర్మం గురించి ఆలోచించే బీజేపీ నేతలకు వారసత్వం ఎలా ఉంటుందో తెలియదా అని నిలదీశారు. భర్త ఏ కులం అయితే భార్యది అదే కులం అవుతుందనే తెలివి లేదా అని చురక అంటించారు. సోనియా గాంధీ ఈ దేశానికి చెందిన మహిళే అని, ప్రజలు కూడా అంగీకరించారని చెప్పారు. రాజీవ్ గాంధీ చనిపోయాక సోనియా గాంధీ అజ్ఞాత జీవితం గడిపారని, ప్రజలు కోరితే ఆమె రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. మనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతేనే కొట్లాడుతామని, అలాంటిది సోనియా, రాహుల్ గాంధీలు ప్రధాని పదవిని వదిలేశారని వెల్లడిరచారు. బీజేపీ నాయకులు ఇలాంటి త్యాగం చేయగలరా అని ప్రశ్నించారు. నిన్న మొన్న పుట్టిన వారు కూడా గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. బీజేపీ నాయకులు సోనియా, రాహుల్ గాంధీ కాలి గోటికి కూడా సరిపోరని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజ్‌పేయి, అద్వానీ హయాంలో నడిచినట్లుగా



ఇప్పుడు బీజేపీ అలాంటి విలువలతో కొనసాగడం లేదని విమర్శించారు. దొంగ ఓట్ల కారణంగానే బీజేపీ మూడుసార్లు అధికారంలోకి వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే బీజేపీ నేతలకు తప్పు చేశామనే భయం మొదలైందని అన్నారు.

# కాజీపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

**కాజీపేట తెలంగాణ ముచ్చట్లు**

భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేటలో కార్యక్రమాలను పలువురు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కాజీపేట లోని సికింద్రాబాద్ డివిజన్ ట్రైనింగ్ సెంటర్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ డివిజన్ ఆర్గనైజింగ్ కమిషనర్ బక్క శోభారాణి డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ ఎర్ర ఏలియా, కొంపల్లి సునీత పాల్గొని జాతీయ పతాకాన్ని తోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. డివిజన్ ఆర్గనైజింగ్ కమిషనర్ బక్క శోభారాణి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఆర్గనైజేషన్ ను మరింత బలోపేతం చేయాలని ఆమె కోరారు. ప్రజల్లో మత్తుపదార్థాలపై అవగాహన కల్పించి ఆపద కాలంలో రక్షణ సహాయక చర్యలనుఅందిచాలన్నారు . ఈ కార్యక్రమంలో పొన్నాల సురేష్ బాబు, సత్రం గోపి, డి. సంపత్ కుమార్ ,విద్యాసాగర్, శ్రీధర్ , రాకేష్ మదన్ మోహన్ , వంగాల శశికాంత్, సాజిద బేగం, మంజుల వాణి లతోపాటు తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ రైల్వే ఎంప్లాయిస్ కోఆపరేటివ్ ఎడిట్ సొసైటీ లిమిటెడ్ కాజీపేట కార్యాలయంలో డైరెక్టర్ దేవలపల్లి రాఘవేందర్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన త్యాగమూర్తులైన కోట్ల ప్రజల ఆత్మ శాంతి చేకూర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డెలిగేట్స్ రాజేందర్, శ్రీనివాస్ ,రాజు, ఓ.ఎస్. ఎస్ రానా ,ప్రతాప్ వినయ్ కుమార్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి జిల్లా కార్యదర్శిగా కావలి తిరుపతయ్య నియామకం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శిగా కావలి తిరుపతయ్య నియమితులయ్యారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కావలి తిరుపతయ్య గతంలో పెద్దమందడి మండల బిజెపి అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన సేవలను గుర్తిస్తూ.. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో కావలి తిరుపతయ్య ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నారాయణ వెల్లడించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా.. కావలి తిరుపతయ్య మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం జిల్లా కార్యదర్శిగా నియమించడంతో మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. నా మీద నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షులు నారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కావలి తిరుపతయ్య తెలిపారు.



# విద్యార్థులు పై చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ
- 1991-1992 బ్యాచ్ పూర్వ విద్యార్థులు


**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు 1991 1992 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు టై, బెల్టులు పంపిణీ చేశారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పూర్వ విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... సామాజిక స్పృహతో తాము చదువుకున్న బడిలో విద్యార్థులకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో... విద్యార్థులను ప్రోత్సహించేందుకు అందరం కలిసి విద్యార్థులకు ఈ చిన్న సహాయం చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వారికి కావలసిన వసతులు కల్పిస్తే మరింత చదువుపై దృష్టి పెట్టేందుకు అలాగే ప్రభుత్వ పాఠశాల సంఖ్యను పెంచేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు పై చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని 19911992 బ్యాచ్ పూర్వ విద్యార్థులకు సూచించారు. అనంతరం పదవ తరగతి ఫలితాల్లో బెస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినీలకు నగదు బహుమతులు అందజేశారు.మొదటి ర్యాంకు విద్యార్థినికి 3000/ రెండవ ర్యాంకు విద్యార్థినికి 1500/ మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థినికి 1500/ రూపాయల చొప్పున నగదు బహుమతులు అందజేసి విద్యార్థినీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, శాంతయ్య, బండారి నరసింహ, మద్దూరు ఆంజనేయులు, వెంకటేష్, చెన్నయ్య, జగదీశ్వర్ రెడ్డి, నరహరి, పారిజాతమ్మ, అడివన్న, రుక్మద్దీన్, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.









# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని వివేకానంద చౌరస్తా లో మండల ప్రధాన కార్యదర్శి బూర్ల విష్ణు బిజెపి (మాజీ సర్పంచ్) ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో 154 బూత్ అధ్యక్షులు కుమ్మం సతీష్, జనగామ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, డీజే డిఎం జిల్లా అధ్యక్షులు రాడపాక ప్రదీప్,మండల ఉపాధ్యక్షులు శివకృష్ణ ,జిల్లా నాయకులు జంగిటి రాజు, నాగేందర్, వంగ వేణు, గోనెల శ్రీనివాస్, బిజెవైయం రాష్ట్ర నాయకులు కొలనుపాక శరత్ కుమార్, బిజెపి మండల నాయకులు వంగ నాగరాజు, పరమేష్, శ్రీశైలం తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్టూర్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ.. మహానుభావుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, మహానుభావులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆశా వర్కర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్,ప్రధానోపాధ్యాయులుబాణం విష్ణు,రఘువరన్ రెడ్డి, గుడిబండ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్, వడ్డె శేఖర్, రవీందర్, శివానంద, పట్నం సత్యన్న, కావలి రాజు,చిట్టి అశోక్, సాకలి రమేష్, ఆంజనేయులు ,కేశవ సాగర్, గ్రామ పెద్దలు, ఆశా వర్కర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# వైరాలో జాతీయ జెండాను ఎగరవేసిన విద్యుత్ ఏడిఈ కిరణ్ కుమార్..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**


79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైరా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ శాఖ ఏడిఈ కిరణ్ కుమార్ శుక్రవారం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగపాలమే దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి సుందర్ కుమార్, వెంకట సాయి, లైన్మెన్ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## మున్సిపాలిటీలో జెండా ఎగరవేసిన కమిషనర్

నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మొట్ట మొదటి సారి నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రేయిన్ కోర్ట్ లు, మహిళలకు తడి, పొడి చెత్త బుట్టలు అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటారు.



## మోడల్ స్కూల్ విద్యార్థికి నగదు బహుమతి

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

ఈ సంవత్సరం జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలలో జనగామ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితం సాధించిన మోడల్ స్కూల్ స్టేషన్ ఘనపూర్ విద్యార్థి హరిబాబుకు, జనగాం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఆయిలయ్య రాష్ట్ర ప్రభుత్వం తరుపున 10000 రూపాయలు నగదు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భోజన్న, పాఠశాల ప్రిన్సిపాల్ డా. వేణు గోపాల రెడ్డి పాల్గొన్నారు



## ఎన్ఎస్ టి రోడ్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలి ..

**వై విక్రమ్**
**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ప్రధాన రహదారి పై గత 40 సంవత్సరాలుగా వున్న షాప్ లను తొలగించడానికి ముందు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్ ఎస్ టి రోడ్ నిర్వాసితులు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ కిషోర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ బాగా పెరిగింది అని, వాహనాలు పెరుగుతున్న ఈ సమయంలో రహదారులు విస్తరణ అవసరం కూడా వుంది అని, అలాగే రోడ్లు విస్తరణ జరిగే ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా అప్పటి వరకూ వున్న భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు, వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ టు సరితా క్లీనిక్ సెంటర్ రోడ్ పక్కన గత 40 సంవత్సరాలుగా వివిధ చిన్న చిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు అని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు ఎస్ కె హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, శివా తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న సెక్రటరీ

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని నమిలిగొండ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నటువంటి గండీ జేస్మనీ కి ఉత్తమ ఉద్యోగ అవార్డు ను జనగామ జిల్లా కలెక్టర్ అందజేశారు. గ్రామస్తులు ప్రశంసలు అందజేశారు.





# స్టేషన్లో రెపరెపలాడిన జెండా

- స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి 55 కోట్ల అభివృద్ధికి ప్రతిపాదన
- 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ప్రభుత్వం
- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగిరిన జాతీయ జెండా



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెల్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రేయిన్ కోట్ లను మహిళలకు తడి, పొడి బుట్టలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటారు.

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఎంతో గొప్పగా పండగ వాతావరణంలో ప్రజలందరూ నిర్వహించుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశం గొప్ప దేశమని దేశానికి స్వాతంత్రం వచ్చి 78ఏళ్ళు పూర్తి చేసుకొని 79ఏటా అడుగుపెట్టామని ఉన్నారు. గడిచిన 78ఏళ్లలో ప్రపంచంలో భారత దేశం ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందని, ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో






గణనీయమైన అభివృద్ధి సాధించిందని వివిధ రకాల సంస్కృతి, సంప్రదాయాలు, బాషలతో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని వెల్లడించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైఉంది

భారతదేశం ఇప్పటికి భిన్నత్వంలో ఏకత్వంగా ఉండగలుగుతుంది అంటే దానికి కారణం రాజ్యాంగం మాత్రమేనని కానీ గడిచిన కొన్ని సంవత్సరాలుగా పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగ మూలసూత్రాలను దెబ్బతిసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాంటి వారి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటేనే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని సూచించారు. ఇటీవల లోక్ సభలో రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని లేవనేత్తారని బీహార్ రాష్ట్రంలో ఓటర్ల సవరణ పేరుతో 65లక్షల మంది ఓటర్లను తొలగించారని ఎందుకు తొలగించారని సుప్రీం కోర్ట్ అడిగితే ఎలక్షన్ కమిషన్ దగ్గర సమాధానం లేదని అన్నారు. దీన్ని బట్టి చుస్తే రాజ్యాంగానికి ఎలాంటి ముప్పు ఉందో ప్రజలు గమనించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలందరూ తొడ్పాటు అందించాలని ఎన్నికల కమిషన్ నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

**నాకున్న ఎజెండా నియోజకవర్గ అభివృద్ధే**

నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. నాకున్న ఏకైక జెండా, ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని తెలిపారు. కొంత మంది పని గట్టుకొని చేసే విమర్శలను పట్టించుకోనని అన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకారంతో 900కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కాలువల మరమ్మత్తులు చేయడం ద్వారా ఘనపూర్ నుండి నవాబ్ పేట వరకు అలాగే అశ్వరావుపల్లి నుండి జీడికల్ చెరువు వరకు సాగు నీరు తీసుకురాగలిగామని అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గతంలో రిజర్వాయర్లను, కాలువలను ఎవరు పట్టించుకోలేదని విమర్శించారు.

**అమలు అవుతున్న సంక్షేమం**

మరోపక్క రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లోనే 9వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించడం, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఒక్కో పథకం ఒక్కో చరిత్ర గా నిలుస్తున్నాయని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలందరూ రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 55కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని అతి త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. రాష్ట్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపడమే తన లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దు

- నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సమాజం పట్ల జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దని, దేశ స్వాతంత్ర్యం కోసం నాడు మహనీయుల పోరాటం, ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా, ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జై జవాన్, జై కిసాన్, 'బోలో స్వాతంత్ర్య భారత్ కి జే' నినాదాలతో జర్నలిస్టులు 'జన గణ మన' గీతం ఆలపించి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, ఆడెపు ఉపేందర్, కలువకొలను హరీష్ రాజు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం, పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సరస్వతీభట్ల సీతారామయ్య, కాపాటి నరేందర్, కొనుగంటి గోవింద్, మందా మోహన్, వల్లూరి సంతోష్ కుమార్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయికుమార్, తళారి సాయికార్తిక్, దూసరి కళ్యాణ్, దండాల ప్రభాకర్ రెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, పులి శ్రీనివాసరావు, ధర్మసోత్ రామకృష్ణ, కూరపాటి నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, వల్లోజు రమేష్ కుమార్, శీలం వెంకటేశ్వరరెడ్డి, బొల్లెపోగు అప్పారావు, రేపాక యాదగిరి, అమరబోయిన ఉపేందర్, గుర్రం మనోజ్, ఎబి న్యూస్ శ్రీను, జెట్టి రోజా తదితరులు పాల్గొన్నారు.



## వాడ వాడల జాతీయ పతాకావిష్కరణ

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లో పలు కాలనీల్లో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాలనీవాసులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితంగానే ఈ స్వాతంత్రం సాధ్యమైందని, దాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యం

- కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర
- ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



దేశ స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయుల త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని ముదిగొండ కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లాంటి ఎందరో మహనీయుల చరిత్రలను పుస్తక పఠనం ద్వారా తెలుసుకొని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వారి ఆశయ సాధనకోసం విద్యార్థినులు బాగా కష్టపడి ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే ఆ మహనీయుల త్యాగాలకు అర్థం ఉంటుంది అప్పుడే దేశ అభ్యున్నతికి పాటుపడినవారమౌతామన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్ ఎండి హజ్గర్, అధ్యాపకులు నిర్మల, నాగమణి, స్వాతి, జ్యోతి, ఉమ, రాధ, సఫీయా బేగం, యాస్మిన్, సుజాత, సుమలత(తెలుగు), సుమలత(ఫిజిక్స్), అకౌంటెంట్ మాధవి, పిఈటి సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.







# రాజోలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**

రాజోలి మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఎస్ గోకారి ఆవరణంలో పోలీస్ వారి బృందం స్వయం కృషితో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రాజోలి పోలీస్ వారి బృందం ఎస్ గోకారి మాట్లాడుతూ.. మహానుభావుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, మహానుభావులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ గోకారి పెద్దలు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లో ఉన్న ఉప సర్పంచ్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫుల్ పార్టీ దస్తగిరి , పెద్దలు, వార్డు నెంబర్లు పార్టీ లీడర్లు కార్యకర్తలు పోలీస్ వారి సిబ్బంది సమాఖ్య సభ్యులు, స్వతంత్ర వేడుకలు పాల్గొనడం జరిగింది

# బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అందరి బాధ్యత..
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు మనకు కేవలం పండుగ రోజు మాత్రమే కాదు, దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుల త్యాగాన్ని స్మరించుకునే పవిత్ర సందర్భం. 79 ఏళ్ల క్రితం మన దేశం ఆంగ్లేయ శాసనాల బంధనాల నుంచి విముక్తి పొందింది అన్నారు. ఆ స్వేచ్ఛను సాధించడానికి అనేకమంది వీరులు తమ ప్రాణాలను అర్పించారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ , వీర సవార్కర్ వంటి మహనీయులు మనకు స్వతంత్ర్యం అనే వరాన్ని అందించారన్నారు. స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి పౌరుడి బాధ్యత. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ దేశ సమగ్రత, అభివృద్ధి, జాతీయ భద్రత కోసం కృషి చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సబ్కా సాథ్ - సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్ - సబ్కా ప్రయత్న్ అనే నినాదంతో దేశం ముందుకు సాగుతోందన్నారు. ఈ రోజు మనం దేశభక్తిని కేవలం మాటల్లోనే కాకుండా, మన పనుల ద్వారా కూడా చాటుకోవాలి. అవినీతి, మతభేదాలు, ప్రాంతీయ విభేదాలు దూరం చేసి, అందరం కలిసి దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట్యాల విద్యాసాగర్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, తొడుపునూరి రవీందర్, పమ్మీ అనిత తదితరులు పాల్గొన్నారు.



# దేశ రక్షణలో పోలీసులు కీలక భూమిక

**అంబర్‌పేట్, తెలంగాణ ముచ్చట్లు:**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో అంబర్‌పేట్ హెడ్‌క్వార్టర్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, దేశ ప్రజల రక్షణలో పోలీసులు అగ్రభాగాన నిలుస్తున్నారని, వారి సేవలు మరువలేనివని అన్నారు. ప్రజలకు నిజమైన స్వాతంత్రం అందించే దిశగా పోలీసులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గత ఏడాది సాధించిన లక్ష్యాలను గుర్తుచేసుకుంటూ, మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు. భారత స్వాతంత్రం ఎన్నో మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమని, తెలంగాణ పోలీసు సిబ్బంది దేశానికి గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎల్‌బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, ఎస్‌ఓటి డీసీపీ రమణ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ-1 మనోహర్, ట్రాఫిక్ డీసీపీ-2 శ్రీనివాసులు, మహిళా భద్రత డీసీపీ ఉషా రాణి, సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, హెడ్‌క్వార్టర్ డీసీపీ శ్యాంసుందర్, అదనపు డీసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చిలుకనగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిలుకనగర్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం చిలుకనగర్ డివిజన్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకనగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్ కార్యాలయం, చిలుకనగర్ చౌరస్తా, బీరప్పగడ్డ లైబ్రరీ, సౌత్ ప్రశాంత్ నగర్, ఇందిరానగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల, బ్యాంక్ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, న్యూ రామ్‌నగర్, చిలుకనగర్ గుట్ట, నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధితో పాటు పలు కాలనీలు, బస్తీలలో కూడా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కీసర పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సీఐ ఆంజనేయులు జాతీయ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో మహానుభావుల త్యాగాల ఫలితంగానే మనం స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటేష్, నాగరాజ్, లక్ష్మణ్, హరి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ రవి కుమార్ యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతువేదికలో జాతీయ జెండాను ఎగరవేసిన..

**ఏఈఓ నాగులు మేర**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద గ్రామ విస్తరణ అధికారి ఎస్ కె నాగులు మేరా శుక్రవారం మువెన్నల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం పోరాటంలో అనేకమంది త్యాగదనులు తమ ప్రాణాలను సైతం అర్పించారని గుర్తు చేశారు. ఆ మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, , గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

తార్నాక నారాయణ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వరావు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి ఈ స్వేచ్ఛను సాధించారని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవకూడదని అన్నారు. స్వాతంత్రం విలువైనదైందని, దేశ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. తరువాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాతంత్ర సమరయోధుల వేషధారణ ప్రదర్శనలు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, దేశ అభివృద్ధి దిశగా ముందుకు నడిపించాల్సిన బాధ్యత వారిపైనే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ ఆజాద్, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ నూర్, హైస్కూల్ సురేష్, ఈ చాంప్స్ సరిత, ఈ కిడ్జ్ షాహీన్, ఏఓ మహేందర్, పి.ఇ.టి. నరేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# కీర్తి శేషులు హంబడ్ వినోద్ లాల్ చౌదరి జ్ఞాపకార్థం వెండి దీపంతాల విరాళం

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గంలోని కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయానికి 2 లక్షల 50 వేల రూపాయల విలువైన 2.2 కిలోల వెండి దీపంతాలను విరాళంగా అందించారు. కీసర గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త హంబడ్ మోహన్ లాల్ చౌదరి, దేవాలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మకు ఈ దీపంతాలను అందజేశారు. కీర్తి శేషులు హంబడ్ వినోద్ లాల్ చౌదరి జ్ఞాపకార్థంగా ఈ విరాళం అందజేయబడింది. ఈ సందర్భంగా మోహన్ లాల్ చౌదరి కుటుంబానికి వేదపండితులు ఆశీర్వచనాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్, నల్ల మధుసూదన్ రెడ్డి, హంబడ్ బాబు లాల్ చౌదరి, హంబడ్ సూగి దేవి, హంబడ్ చందు చౌదరి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## కాప్రాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని సాయిబాబా నగర్ బ్లాక్-బీలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

భారతదేశం స్వాతంత్రం సాధించడానికి ఎంతోమంది మహానుభావులు చేసిన త్యాగఫలమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, వారి పోరాట గాథలను భవిష్యత్ తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగ సాషు, మేడ్చల్-మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, బాబురావు, మల్లారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, టి.శ్రీహరి, సత్యనారాయణ, ప్రదీప్ సింగ్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, షాబుద్దీన్, జగదీష్, అలీ, సిద్ధిఖీ, అహ్మద్, షకీల్, రియాజ్, ముర్తజా, ఇర్ఫాన్, చోటా భాయ్, రాజేందర్ సింగ్, జితాధేర్ సింగ్, మధు కుమార్, ప్రకాష్ సింగ్, నితిన్ కుమార్, సాధం, మోహన్, ఎండి రషీద్, సయ్యద్ మునావర్, లుక్మాన్ హకీమ్, షేక్ ఇస్మాయిల్, ఎండి ముక్రామ్, ఎండి ఫర్హాన్, ఎండి జీషన్, ఎండి ఇంతియాజ్, అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ నబీ, అల్తాఫ్, నాని సింగ్, రజాక్, మునబర్, ఫహీమ్, ఇస్మాయిల్ అన్వర్, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శివానందపురి కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శివానందపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్రం అనేది ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని, దాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, వాడపల్లి శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ రాజు, పాములు పూర్ణ చారి, పెద్ది రాజు, నరేందర్ రెడ్డి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లోని రాహుల్ గాంధీ నగరంలో స్వచ్ఛంద సంస్థ స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో స్థానిక బస్తీ పిల్లలకు స్వీట్స్, స్టేషనరీ అందించగా, 75 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్‌కు స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు గ్రేస్, ప్రధాన కార్యదర్శి గంగారపు సత్య పాల్, ఖజాంచి లాజరస్, సలహాదారులు సాంసన్, మేరీ, గీత, బస్తీ నాయకులు లోకేష్, రాంబాబు, బస్తీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ గ్లోబల్ హైస్కూల్లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో 79 వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ వేడుకలను ఉద్దేశించి కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈరోజు మనం జరుపుకుంటున్నటువంటి ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అని అలాంటి మహనీయులను గుర్తు చేసుకుంటూ మనం కూడా భవిష్యత్ తరాల వారికి ఆదర్శంగా నిలుస్తూ చదువుల్లో కూడా ఉన్నతంగా రాణిస్తూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని వివరించడం జరిగింది. అదే విధంగా ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తూ నైతిక విలువలను పెంపొందించుకుంటూ చదువులో ఉన్నతమైన బోధనలను అనుసరిస్తూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చెపుతున్నటువంటి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, క్రమశిక్షణతో ఉంటూ మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని వివరించడం జరిగింది. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల మేనేజ్మెంట్ వాహిని, సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రామారావు, వైస్ ప్రిన్సిపల్ తిరుపతిరావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.






## న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీ కొత్త కమిటీ ఎన్నిక

**ఏఎస్‌రావు నగర్, తెలంగాణ ముచ్చట్లు:**

ఏఎస్‌రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డలోని న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు శుక్రవారం ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుబేదార్ సయ్యద్ రహమతుల్లా, కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, ఖజాంచిగా హుస్సేన్ జానీ షేక్, ఉపాధ్యక్షుడిగా విజేందర్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు.

కొత్త అధ్యక్షుడు మాట్లాడుతూ కాలనీలు ప్రజల మధ్య ఐకమత్యం, స్నేహం, అనుబంధాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం వెల్ఫేర్ అసోసియేషన్లు అవసరమని పేర్కొన్నారు. న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీని కాప్రా, జమ్మిగడ్డ ప్రాంతాలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు.

కార్యక్రమంలో విజయలక్ష్మి, సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ శేఖర్, మహాలక్ష్మి, మిన్నా రావ్, మాజీ అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, సిహెచ్ శ్రీను, జి ఆనంద్, సలహాదారులు సింగం నరసింహా, తారకేశ్వరరావు, ఆనందరావు, ఎన్. పాండు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన కమిటీకి ఏఎస్‌రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, అల్లూరయ్య, పాకాల రాజన్న, ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ పాతకోటి రామలింగం, సింగం కిరణ్, కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.





## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

మల్కాజ్గిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, నగర ప్రముఖులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని విభాగాల అధికారులు మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. మల్కాజ్గిరి వాసులు జిహెచ్ఎంసి సిబ్బందికి సహకరించి సర్కిల్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జాతీయ స్ఫూర్తితో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శోభాయమానంగా, శాంతియుతంగా, పరస్పర సహకారంతో నిర్వహించాలని సూచించారు. అలాగే, అందుకు సంబంధించిన అన్ని శాఖల సూచనలు, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా. కే. మంజుల, శానిటేషన్ సూపర్వైజర్ చింత శ్రీనివాస్, బాల శ్రీనివాస్, సంగీత ఉమా మహేశ్వరి, పట్టణ ప్రణాళిక అధికారి దయానంద్, ఉద్యానవనాధికారి నరసింహా రెడ్డి, ఏఎంసీలు అజయ్, శ్రీ లక్ష్మణ్, మహేష్, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## చక్రిపురం కాలనీలో జాతీయ పతాక ఆవిష్కరణ

**చర్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం కాలనీలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాన కార్యదర్శి సోమసాని అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఫలితంగా మనం ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గడాల పాండు, ప్రధాన కార్యదర్శి సోమసాని అశోక్, టీఆర్ఎస్ నాయకుడు మొగిలి రాఘవరెడ్డి, బీజేపీ నాయకుడు ఎం. లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు కొండారెడ్డి లాల్‌సింగ్, సంయుక్త కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కోశాధికారి జగన్మోహన్ రెడ్డి, ప్రచార కార్యదర్శులు ఎం. చంద్రారెడ్డి, బ్రహ్మం, అలాగే కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయ నిర్మాణానికి సమాజ సేవకులు శివ శంకర్ రెడ్డి భారీ విరాళం

- **1,11,116 రూ.ల విరాళం అందించిన ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా & డెవలపర్స్ అధినేత**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహంకాళి దేవాలయానికి సమాజ సేవకుడు, ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా & డెవలపర్స్ అధినేత వెల్గటి శివ శంకర్ రెడ్డి తన వంతుగా ₹1,11,116 రూ.లను విరాళంగా అందించారు. గ్రామస్థులు, భక్తులు కలిసి మహంకాళి అమ్మవారి ఆలయాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సందర్భంలో, శివ శంకర్ రెడ్డి అందించిన ఈ సాయం ఆలయ నిర్మాణానికి మరింత ఊతం కలిగించనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం, సంప్రదాయాల పరిరక్షణ కోసం దేవాలయ నిర్మాణం ఎంతో ముఖ్యమైనది. మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించే కేంద్రంగా ఈ ఆలయం నిలవాలి" అని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన ఉదారతను ప్రశంసిస్తూ, ఈ విరాళం గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక వాతావరణం బలపడటానికి ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. భక్తుల సహకారంతో మహంకాళి దేవాలయం త్వరలో పూర్తి కావాలని, అందరికీ పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించడానికి అవకాశం లభించాలని వారు ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, భక్తులు శివ శంకర్ రెడ్డి చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, "ఇలాంటి దాతలు సమాజంలో పెరగాలి" అని అభిప్రాయపడ్డారు.



# సిందూర్ హీరోలకు శాల్యూట్

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న 36 మంది గగనతల యుద్ధ వీరులకు అత్యుత్తమ శౌర్యపతాకాలు ప్రకటించారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో వీరికి శౌర్య పతాకాలను ఎర్రకోట వద్ద జరిగే కార్యక్రమంలో ప్రదానం చేస్తారు. ఈ మేరకు గురువారం రాత్రి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తరపున అధికారిక ప్రకటన వెలువడిరది. వీర్‌చక్ర పతకాలు పొందే తొమ్మండుగురులో యుద్ధ విమానాల పైలట్లు కూ డా ఉన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ జరిగింది. ఈ సైనిక కార్యాచరణలో మన వాయుసేన కీలకపాత్ర పోషించింది. పాకిస్థాన్ మారుమూల ప్రాంతాలు మురిద్కే, బహావల్‌పూర్‌ల్లో ఉన్న ఉగ్రశిబిరాలను నేలమట్టంచేసి, అపారనష్టం కల్గించి మన యుద్ధ విమానాలు సు రక్షితంగా తిరిగి వచ్చిన పందర్భంలో తమ శక్తియుక్తులను ప్రదర్శించిన యుద్ధ వీరులను ఇప్పు డు జాతి సత్కరిస్తోంది. వీర్ చక్ర మన దేశ శౌర్య పతకాలలో మూడో అత్యున్నత స్థాయి పతకంగా ఉంది. వాయుసేనకు చెందిన తొమ్మండుగురు ఈ శౌర్య పతకాలు పొందుతారు. వాయుసేనకు చెం దిన తొమ్మండుగురికి వీర్‌చక్ర, ఒక్కరికి శౌర్య చక్ర, 26 మంది వాయుసేన విశిష్ట పతకాలు ప్రకటించారు. వీర్ చక్ర అవార్డుల



విజేతలు వీరే: గ్రూప్ క్యాప్టెన్ ఆర్‌ఎస్ సిదూ మనీష్ అరోరా, అనిమేష్ పత్ని, కుమార్ కర్లా, వింగ్ కమాండర్ జాయ్ చంద్ర, స్కాడ్రన్ లీడర్స్ సార్థక్ కుమార్, సిద్ధాంత్ సింగ్, రిజ్వాన్ మాలిక్, ఫ్లైయిట్ లెఫ్టినెంట్ ఎఎస్ ఠాకూర్ ఉన్నారు.

# పాకిస్తాన్ రాకెట్ ఫోర్స్ ఏర్పాటు



పాకిస్తాన్ ఇప్పుడు రాకెట్ ఫోర్స్ ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బుధవారం అర్ధరాత్రి ఓ కార్యక్రమంలో ప్రకటన చేశారు. పాక్ సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసేలా ఈ రాకెట్ ఫోర్స్ పనిచేస్తుందని వెల్లడిరచారు. దీనికి అత్యాధునిక టెక్నాలజీని సమకూరుస్తామని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక దళంపై ఆ దేశ సైనికాధికారి ఒకరు మాట్లాడుతూ.. దీనికి ప్రత్యేకమైన కమాండ్ ఉంటుందని పేర్కొన్నారు. సంప్రదాయ యుద్ధం జరుగుతున్న వేళ క్షిపణుల మోహరింపు వంటి అంశాలను ఇదే చూసుకొంటుందని పేర్కొన్నారు. ఈ రాకెట్ ఫోర్స్‌ను భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఏర్పాటు చేస్తున్నట్టు ఓ ఆంగ్ల వార్త సంస్థకు ఆయనే వెల్లడిరచారు. పాకిస్తాన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శ్రుతి మించాయి. కరాచీ నగరవ్యాప్తంగా అనేక చోట్ల 'గన్‌ఫైర్'తో వేడుకలు చేసుకున్నారు. ఈ ఘటనలో ఎనిమిదేండ్ల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. నగరంలో వేర్వేరు చోట్ల జరిపిన తుపాకీ కాల్పుల్లో 64 మంది గాయపడ్డారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పాకిస్తాన్‌లో వివిధ వేడుకల సందర్భంగా తుపాకులు చేతపట్టి, గాల్లోకి కాల్పులు జరుపుతూ సంబురాలు చేసుకునే ఘటనలు సర్వసాధారణం. గతేడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న తుపాకీ కాల్పుల్లో దాదాపు 95 మందికి గాయాలు కాగా, అంతకుముందు సంవత్సరం 80 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తాజా వేడుకల్లో కరాచీలోని లియాఖతాబాద్, కోరంగి, మెహబూబాబాద్, అఖ్తర్ కాలనీ, బాల్దియా, ఓరంగీ టౌన్‌తోపాటు అనేక చోట్ల గన్‌ఫైర్ చోటుచేసుకుంది. అజీజాబాద్‌లో తూటా తగిలి ఎనిమిదేండ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోగా, కోరంగి ప్రాంతంలో ఓ వృద్ధుడు చనిపోయాడు. ఈ ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు 20 మంది అనుమానితులను అరెస్టు చేసినట్టు స్థానిక పోలీసులు వెల్లడిరచారు. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు. అయితే, నిందితుల నుంచి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. వీటిని నిర్లక్ష్య, భయభ్రాంతులకు గురిచేసే చర్యలుగా పేర్కొన్న అధికారులు నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## సూడాన్‌లో కలరా కాటుకు 40మంది మృతి

సూడాన్‌లో కలరా కలకలం రేపుతోంది. గత వారంలో సూడాన్‌లోని పశ్చిమ డార్ఫర్ ప్రాంతంలో 2300కి పైగా కలరా కేసులు నమోదవగా, 40మంది మరణించారు. డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఎంఎస్‌ఎఫ్) గురువారం ఈ విషయాన్ని వెల్లడిరచింది. సూడాన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి తోడు సూడాన్ ప్రజలు పెచ్చరిల్లిన కలరాతో అత్యంత భయంకరమైన, అధ్వాన్నమైన పరిస్థితులను అనుభవిస్తున్నారని ఎంఎస్‌ఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. బాధిత ప్రాంతాల్లో కలరా వ్యాక్సిన్ వేస్తున్నారని పేర్కొంది. సూడాన్‌లోని అన్ని రాష్ట్రాల్లో 132 లోకాలిటీల వ్యాప్తంగా 99,756 కేసులు నమోదవగా, 2475 మరణాలు సంభవించాయని సూడాన్ ఆరోగ్య శాఖ వర్గాలు బుధవారం తెలిపాయి. ముఖ్యంగా నిర్వాసితులైన ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఈ వ్యాధి బాగా ప్రబలుతోంది. ఆ ప్రాంతాల్లో పరిశుభ్రమైన తాగునీరు కొరవడడం, పారిశుధ్య సేవలు లేకపోవడం ఈ వ్యాధి పెచ్చరిల్లడానికి కారణమవుతున్నాయని ఆ ప్రకటన పేర్కొంది. దేశంలోజరుగుతున పోరు నుండి తప్పించుకునేందుకు ప్రజలు అటూ ఇటూ తిరుగుతుండడంతో కలరా కూడా చాలా వేగంగా వ్యాప్తి చెందుతోందని ఆ ప్రకటన పేర్కొంది. సూడాన్, పొరుగున గల చాద్, దక్షిణ సూడాన్‌లకు పాకుతోంది. 2023 ఏప్రిల్ నుండి సూడాన్‌లో తీవ్ర స్థాయిలో సూడాన్ సాయుధ బలగాలకు, పారామిలటరీ రాపిడ్ సపోర్ట్ బలగాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి.

## ట్రంప్ టారిఫ్‌లతో దెబ్బతిన్న ఎగుమతిదారులకు ఊరట

అమెరికా ప్రభుత్వం విధించిన 50శాతం టారిఫ్‌లతో దెబ్బతిన్న ఎగుమతిదారులకు మద్దతుగా పలు చర్యలను బ్రెజిల్ ప్రభుత్వం చేపట్టింది. సావరిన్ బ్రెజిల్ పేరుతో చేపట్టిన ఈ చొరవ కింద 550కోట్ల డాలర్ల మేరకు రుణాలను అందచేస్తోంది. అలాగే పన్ను చెల్లింపులకు విరామాలు ప్రకటించింది. చిన్న తరహా వ్యాపారాలకు ముఖ్యంగా పాడైపోయే ఆహార పదార్థాలకు సంబంధించిన వ్యాపారస్తులకు ప్రాధాన్యతనిచ్చింది. టారిఫ్‌లకు ప్రభావితమైన గ్రామీణ, వ్యవసాయపారిశ్రామిక రంగాల నుండి ప్రభుత్వ సేకరణలకు వెసులుబాటు కల్పించింది. ఎగుమతి హామీ వ్యవస్థలను ఆధునీకరించింది. ఉత్పత్తి వ్యవస్థలో చెల్లించిన పన్నులను తిరిగి వెనక్కి ఇచ్చే కార్యక్రమాన్ని పునరుద్ధరించింది. ఈ చొరవలను ప్రకటించే సందర్భంగా అధ్యక్షుడు లూలా డసిల్వా ప్రసంగిస్తూ, బ్రెజిల్ ఉత్పత్తులపై టారిఫ్‌లు విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం చేసిన వాదనలను తిరస్కరించారు. సంక్షోభం తలెత్తినపుడు తాము భయపడబోమని, ఆందోళన చెందబోమని, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బ్రెజిల్ ఎలాంటి ప్రతీకార చర్యలు చేపట్టబోదని లూలా చెప్పారు. సంబంధాలను దెబ్బతీసుకునే స్థాయిలో తాము ఎలాంటి చర్యలు చేపట్టాలనుకోవడం లేదని అన్నారు. ఈ టారిఫ్‌లు విధించడానికి ట్రంప్ పేర్కొంటున్న కారణాలను ఆయన తోసిపుచ్చారు. దేశంలో మానవ హక్కులను గౌరవించడం లేదని చేసిన ఆరోపణలను ఎంత మాత్రమూ ఆమోదించలేమన్నారు.

# బెంగాల్ లేకుంటే ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చేదే కాదు



ఒకవేళ పశ్చిమ బెంగాల్ లేకుంటే భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చేదే కాదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. రవీంద్రనాథ్ టాగోర్, సుభాష్ చంద్రబోస్ వంటి ప్రముఖులు భారత దేశానికి ఓ దశాదిశా నిర్దేశం చేశారన్నారు. వారంతా బెంగాల్‌లోనే పుట్టారన్నారు. ఆమె 'కన్యాశ్రీ' 12వ వార్షికోత్సవం వేడుకలో ప్రసంగిస్తూ దేశ భిన్నత్వంలో ఏకత్వంకు బెంగాల్ ఓ ఆశా కిరణమైందన్నారు. 'బెంగాల్ లేకుంటే ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చేదే కాదు. బెంగాల్ నేలపైన రవీంద్రనాథ్ టాగోర్, నజ్రుల్ ఇస్లాం, సుభాష్ చంద్ర బోస్ వంటి ప్రముఖులు జన్మించారు. జాతీయ గీతం, 'జై హింద్' నినాదాన్ని అందించిందే బెంగాలీలు' అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో బెంగాలీ మాట్లాడే వలస కార్మికులపై 'భాషా ఉగ్రవాదం' దాడులు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్(టిఎంసి) 'బెంగాలీ అస్మిత(గౌరవం)' కాపాడే ప్రచారంలో ముందుంది అన్నారు. 'స్వాతంత్ర్య దినోత్సవం నాడు సంకుచిత భావాలు వీడండి. భిన్నత్వంలో ఏకత్వం, సామరస్యానికి బెంగాల్ నిలబడుతుంది. మనం ఐక్యంగా ఉంటేనే జాతి బలంగా ఉంటుంది' అన్నారు. 'ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృ భాషని మరచిపోరాదు. కన్యాశ్రీ పథకం కింద 93 లక్షల మంది ప్రయోజనం పొందారు. ఈ పథకం బాల్య వివాహాలను నిరోధిస్తుంది. వచ్చే ఏడాది ఈ పథకం కోటి దాటుతుంది. కన్యాశ్రీ పథకం ద్వారా బడులు మానేసేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది' అన్నారు.

## రేణుకా స్వామి హత్యకేసులో
# నటుడు దర్శన్‌కు బెయిల్ రద్దు



రేణుకా స్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్‌కు సుప్రీంకోర్టు బెయిల్ రద్దు చేయడంతో గురువారం అతడిని మళ్లీ అరెస్టు చేశారు. కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పును పక్కన పెడుతూ న్యాయమూర్తి పార్దివాలా, న్యాయమూర్తి ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. రేణుకా స్వామి హత్యకేసులో ప్రధాన నిందితురాలైన పవిత్రా గౌడ్‌ను పోలీసులు గురువారం కస్టడీలోకి తీసుకున్న తర్వాత దర్శన్‌ని కూడా అరెస్టు చేశారు. బెంగళూరులోని హోసకేరహల్లీలో ఆయన భార్య విజయలక్ష్మి ఇంటి వద్ద అరెస్టుచేసినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. కోర్టుకు లొంగిపోయి అరెస్టు నుంచి తప్పించుకోవాలని దర్శన్ అనుకున్నారని, కానీ అతడు ఎక్కడ ఉన్నడాన్నది పోలీసులు తెలుసుకుని అరెస్టు చేశారని ఆ వర్గాలు తెలిపాయి. కర్ణాటకతమిళనాడు సరిహద్దులో పునాజనూర్ చెక్‌పోస్ట్ వద్ద గురువారం వాహనంలో ఉన్న అతడిని మొదట పోలీసులు గుర్తించారు. ఇదిలావుండగా దర్శన్‌కు గత ఏడాది అక్టోబర్‌లో కర్ణాటక హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. డిసెంబర్ 13న రెగ్యులర్ బెయిల్ ఇచ్చింది. దీన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలుచేసింది. కాగా రేణుకాస్వామిని చిత్రహింసలు పెట్టి చంపారన్నది గమనార్హం.

# ఈనెల 17 నుంచి బిహార్‌లో రాహుల్ యాత్ర



కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించనున్నారు. ఈ నెల 17న ప్రారంభం కానున్న ఈ యాత్ర, సెప్టెంబర్ 1న బిహార్ రాజధాని పట్నాలోని గాంధీ మైదానంలో జరగనున్న భారీ బహిరంగ సభతో ముగుస్తుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 'ఓట్ చోరీ' జరిగిందంటూ ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేసిన రాహుల్, ఈ యాత్ర ద్వారా పారదర్శక ఓటర్ల జాబితా కోసం తమ ఉద్యమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ యాత్ర బిహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. 'ఓటర్ అధికార్ యాత్ర' ద్వారా యువతను, సామాన్య ప్రజలను ఆకట్టుకుని, తిరిగి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం ఆశిస్తోంది. ఈ యాత్ర బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతవరకు తోడ్పడుతుందో చూడాలి.

# బైక్‌పై చెట్టుకూలి ఒకరు మృతి

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో గురువారం తెల్లవారు జామున ఎడతెరిపి లేని కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. ఈ వర్ష బీభత్సానికి కల్కాజీ ప్రాంతంలో ఓ బైక్‌పై భారీ చెట్టు కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. సమీపం లోని మరో వాహనం కూడా దెబ్బతింది.లజ్‌పత్ నగర్, రోహ్‌తక్ రోడ్డు, ఆనంద్ పర్బాత్, జహంగిపురి లోని జిటికె డిపో, ఆదర్శనగర్, రింగ్‌రోడ్ సమీపాన పాత జిటి రోడ్డు, మధుర రోడ్డు లోని ఆశ్రమ్ నుంచి మూల్‌చంద్ వరకు ఉన్న క్యారేజి వే, దౌలా కుయాన్ గురుగ్రామ్ రోడ్డు, పూర్తిగా జలమయమయ్యాయి. ఉదయం రద్దీ సమయం కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. లజ్‌పత్‌నగర్ లోని ట్రాఫిక్‌లో ఓ ప్రయాణికుడు చిక్కుకున్నాడు. రోడ్డు జలమయం కావడంతో రెండు గంటల పాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవలసి వచ్చిందని చెప్పాడు.దౌలాకుయాన్ గురుగ్రామ్ రోడ్డులో నీటిలో డిటిసి బస్సు ఆగిపోయింది. కార్లు నీటిలో సగం మునుగుతూ వెళ్తుండడం కనిపించింది. మోటారు సైకిళ్లు, స్కూటర్లపై వెళ్లే వారు బలాన్ని ఉపయోగించి నీటిలో వాహనాలను తోసుకుంటూ వెళ్లారు. ఇలాంటి దృశ్యాలే సుబ్రొతో పార్కు,ఔటర్‌రింగ్ రోడ్డు, ద్వారకా సెక్టర్ 20, బసాయి రోడ్డు, ఘజియాబాద్, నొయిడాల్లో కొన్ని ప్రాంతాల్లో కనిపించాయి. ముఖ్యమంత్రి రేఖాగుప్తా నేతృత్వంలో వాటర్ లాగింగ్ విభాగం నీటిని తొలగించే చర్యలు చేపట్టింది. ఢిల్లీ వాతావరణ శాఖ ఆరంజ్ హెచ్చరిక జారీ చేసింది. భారీ వర్షం రోజంతా కురుస్తుందని అప్రమత్తం చేసింది. గత 24 గంటల్లో ఢిల్లీ లోని సఫ్దర్‌జంగ్ లోని ప్రాథమిక వాతావరణ కేంద్రంలో 13.1 మిమీ వర్షపాతం నమోదైంది. ఆయా నగర్‌లో 57.4 మిమీ , పాలెంలో 49.4 మిమీ , లోధి రోడ్డులో 12 మి.మీ, ప్రగతి మైదాన్‌లో 9 మి.మీ, పూసాలో 5 మి.మీ, వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ తెలిపింది. వర్షం కారణంగా ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 23.6 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గినట్టు ఐఎండీ తెలియజేసింది. ఇది సాధారణం కంటే 3.2 డిగ్రీలు తక్కువ. అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది.



# అందరి చూపూ అలస్కా వైపు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ల మధ్య సమావేశం అంతర్జాతీయంగా అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది. అలస్కా వేదికగా వీరిద్దరి మధ్య శుక్రవారం ఈ భేటీ జరగనున్నది. భారత కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి ఒంటి గంటకు ఇరు దేశాల అధ్యక్షులు సమావేశం కానున్నారు. ఇందుకు కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉన్నది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ట్రంప్.. ఎలక్షన్ క్యాంపెయిన్‌లో పెద్ద హామీలనే ఇచ్చారు. అమెరికాను మరోసారి గొప్పదేశంగా తీర్చిదిద్దుతాననీ, ప్రపంచంలోని పలు దేశాల మధ్య యుద్ధాలను ఆపుతానని ట్రంప్ తన ఎన్నికల ప్రసంగాల్లో చెప్పారు. యుద్ధాలు ఆపటం తనకు చాలా తేలిక అని అన్నారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌రష్యా యుద్ధం గురించి ఆయన ప్రస్తావిస్తూ వచ్చారు. ఈ ఏడాది జనవరిలో అధ్యక్ష బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ట్రంప్ మాత్రం ఆ వైపుగా చర్యలు తీసుకోవటంలో మాత్రం ఏ మాత్రమూ విజయం సాధించలేదు. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయంటూ పలు సందర్భాల్లో ట్రంప్ చెప్తుంటాడు. ఈ నేపథ్యంలో రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్.. తొలిసారి పుతిన్‌తో సమావేశం కానుండటం ప్రాధాన్యతను సంతరించుకున్నది. అయితే తాము లేకుండా యుద్ధం ముగింపు చర్చకు తావు లేదని ఉక్రెయిన్ అంటున్నది. ఇక ఇదే రష్యా నుంచి చమురు కొంటున్నదనే సాకుతో అమెరికా.. భారత్‌పై టారిఫ్ దాడికి దిగింది. సుంకాలను రెండు దశల్లో 50 శాతానికి పెంచింది. మొదటి దశలో భాగంగా 25 శాతం సుంకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఈ నెల చివరన మరో 25 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. అయితే ఈ సుంకాల పెంపుదల, ఇతర ఆంక్షల విధింపు అనేది ట్రంప్, పుతిన్‌ల మధ్య జరిగే సమావేశంపై ఆధారపడి ఉంటుందని అమెరికా చెప్పున్నది. వీరిద్దరి మధ్య చర్చలు విఫలమైతే.. భారత్‌పై సుంకాల బాదుడు తప్పదని ఇప్పటికే అమెరికా హెచ్చరికలు పంపింది. కాబట్టి భారత్‌పై అమెరికా సుంకాల విధింపు, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం భవితవ్యం తేలాలంటే అలస్కా వేదికగా ట్రంప్, పుతిన్‌ల సమావేశం నిర్ణయించనున్నది విశ్లేషకులు చెప్తున్నారు.

# పుతిన్‌తో చర్చలు విఫలమైతే..



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం అలాస్కాలో జరగనున్న చర్చలు విఫలమైతే భారత్‌పై అదనంగా మరోసారి అమెరికా ప్రభుత్వం సుంకాలు విధిస్తుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ హెచ్చరించారు. బుధవారం బ్లూమ్‌బర్గ్ టీవీతో ఆయన మాట్లాడుతూ ట్రంప్, పుతిన్ మధ్య అలాస్కాలో జరగనున్న చర్చలు అనుకూల ఫలితాలు సాధించడంలో విఫలమైన పక్షంలో భారత్‌పై అదనపు సుంకాలు వడ్డించక తప్పదని ఆయన అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అదనంగా సుంకాలు విధించామని, పరిస్థితి తమకు అనుకూలంగా లేకపోతే భారత్‌పై మరోసారి అదనపు సుంకాలు విధించడమో లేదా ఆంక్షలు విధించడమో తమ ప్రభుత్వం చేపడుతుందని స్కాట్ హెచ్చరించారు. భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు విధించిన అధ్యక్షుడు ట్రంప్.. రష్యా నుంచి చమురును, ఆయుధాలను కొనుగోలు చేస్తున్నందుకు మరో 25 శాతం సుంకాలను జరిమానాగా విధించారు.ఉక్రెయిన్‌తో యుద్ధం సాగిస్తున్న రష్యాకు భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. అమెరికా విధించిన సుంకాలు మొత్తంగా 50 శాతానికి పెరిగిపోవడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇంత భారీ స్థాయిలో సుంకాలు విధించడాన్ని అన్యాయం, అసంబద్ధంగా భారత్ అభివర్ణిస్తూ తమ జాతీయ ఇంధన భద్రత కోసం చమురు దిగుమతులు అనివార్యమని సమర్థించుకుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తయారీకి అధిక టారిఫ్‌ల ముప్పు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు భారత తయారీ రంగానికి ముప్పుగా మారాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు దేశ ఎగుమతి రంగాన్ని సంక్షోభంలోకి నెట్టనున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపారాలు తీవ్ర సవాళ్లను ఎదుర్కోనున్నాయి. అధిక టారిఫ్‌లతో మేక్ ఇన్ ఇండియా ద్వారా భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాలనే కేంద్ర లక్ష్యం నీరుగారనుందని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. యూఎస్ చర్యలు తయారీకి పెద్ద ఎదురుదెబ్బగా మారనున్నాయని హెచ్చరికలు వస్తోన్నాయి. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా దేశంలోని వస్త్ర రంగంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని, అమెరికాకు ఎగుమతి చేస్తోన్న సుమారు 4 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.35వేల కోట్లు) విలువైన దుస్తులు ప్రమాదంలో పడ్డాయని అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ అండ్ ఎగుమతుల ప్రమోషన్ కౌన్సిల్ (ఏఈపీసీ) సెక్రటరీ జనరల్ మిథిలేశ్వర్ ఠాకూర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'అమెరికా గతంలో విధించిన 25 శాతం టారిఫ్‌కు అదనంగా 25 శాతం అదనపు సుంకాలను మోపింది. దీనివల్ల భారత దుస్తుల ఎగుమతులు అమెరికా మార్కెట్‌లో పోటీతత్వాన్ని కోల్పోతాయి. అమెరికాకు దుస్తుల ఎగుమతుల్లో భారత్ 33 శాతం వాటాను కలిగి ఉంది. టెక్స్‌టైల్ రంగానికి యూఎస్ అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటి. ఈ టారిఫ్‌ల వల్ల 80 శాతం సాధారణ దుస్తుల ఉత్పత్తులు దాదాపు 4 బిలియన్ డాలర్ల విలువ చేస్తాయి. టారిఫ్‌లతో ఇవి తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. సుంకాల పెరుగుదల ఎగుమతిదారులను భారీ ఆర్థిక ఒత్తిడికి గురి చేస్తాయి. ఫలితంగా ఆర్డర్‌లు రద్దు, ఆలస్యం, ఆర్థిక నష్టాలు ఎదురవుతున్నాయి.'' అని ఠాకూర్ పేర్కొన్నారు.




# ఎనిమిది నెలల గరిష్టానికి వాణిజ్య లోటు

భారతదేశ ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు అమాంతం పెరిగింది. ప్రస్తుత ఏడాది జులైలో సరుకుల ఎగుమతులు 7.29 శాతం పెరిగి 37.24 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంలో 34.71 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కాగా.. గడిచిన జులైలో దిగుమతులు 8.6 శాతం పెరిగి 64.59 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాది జులైలో 59.49 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గడిచిన నెలలో ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు 27.35 బిలియన్లకు పెరిగింది. ఇది 8 నెలల గరిష్ఠ స్థాయి కావడం గమనార్హం. 2024 ఇదే జులైలో 24.77 బిలియన్ల లోటు చేసుకుంది.జూన్ 2025లోని 35.14 బిలియన్ల డాలర్ల ఎగుమతులతో పోల్చితే జులైలో పెరిగాయి. ఇందుకు ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఇంజనీరింగ్ గూడ్స్, సముద్ర ఉత్పత్తులు, మాంసం, డైరీ ఉత్పత్తులు మద్దతును అందించాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడిరచింది. ఈ రంగాల్లో బలమైన పనితీరు ఎగుమతులను పెంచిందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులైలో కాలంలో సరుకుల ఎగుమతులు 3.07 శాతం పెరిగి 149.2 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దిగుమతులు 5.36 శాతం పెరిగి 244.01 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దీంతో ఈ కాలంలో వాణిజ్య లోటు 94.81 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా అధిక టారిఫ్‌లు ప్రస్తుత, వచ్చే మాసాల్లో ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని నిపుణులు సహా ఆ పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళనలో ఉన్న విషయం తెలిసిందే.



# జూలై ఎగుమతుల్లో 7 శాతం వృద్ధి




ఎగుమతుల రంగం రెండు నెలల క్షీణతకు స్వస్తి పలికింది. జూలైలో ఎగుమతులు 7.29 శాతం వృద్ధితో 3,724 కోట్ల డాలర్లుగా (రూ.3.24 లక్షల కోట్లు) నమోదయ్యాయి. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, వజ్రాభరణాలు, ఫార్మా, కెమికల్స్ రంగాలు ఈ వృద్ధికి ఊతం ఇచ్చాయి. అదే సమయంలో వాణిజ్య లోటు మాత్రం 8 నెలల గరిష్ఠ స్థాయి 2,735 కోట్ల డాలర్లకు (రూ.2.38 లక్షల కోట్లు) దూసుకుపోయింది. గత ఏడాది నవంబరులో నమోదైన వాణిజ్య లోటు 3,177 కోట్ల డాలర్ల (రూ.2.76లక్షల కోట్లు) తర్వాత నమోదైన గరిష్ఠ స్థాయి ఇదే. గురువారం వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం దిగుమతులు 8.6గా వృద్ధితో 6,459 కోట్ల డాలర్లకు (రూ.5.62 లక్షల కోట్లు) చేరాయి. ట్రంప్ సుంకాల నేపథ్యంలోనూ భారత్‌అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతోంది. జూలైలో మన దేశం అమెరికాకు 801 కోట్ల డాలర్ల విలువైన సరుకులు ఎగుమతి చేసి,..ఆ దేశం నుంచి 455 కోట్ల డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే జూలైలో భారత ఎగుమతులు 19.94 శాతం పెరగగా, దిగుమతులు 13.78 శాతం పెరిగాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లోనూ అమెరికాకు మన ఎగుమతులు 21.64 శాతం పెరిగి 3,353 కోట్ల డాలర్లకు చేరాయి. ఆ దేశం నుచి మన దేశానికి వచ్చే దిగుమతులూ 12.33 శాతం పెరిగి 1,741 కోట్ల డాలర్లకు చేరాయి.

# ఫోన్ పే, గూగుల్ పే వినియోగదారులకు షాక్..

మీరు యూపీఐ యాప్‌లు ఉపయోగిస్తున్నారా? అయితే ఈ మార్పుల గురించి తప్పక మీరు తెలుసుకోవాల్సిందే. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి యూపీఐలోని పర్సన్‌టుపర్సన్ 'కలెక్ట్ రిక్వెస్ట్' ఫీచర్‌ను పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కాగా, ఈ ఫీచర్ స్నేహితులు లేదా కుటుంబ సభ్యుల నుంచి డబ్బు అడగడానికి, బిల్లులు షేర్ చేసుకోవడానికి ఉపయోగపడేది. కానీ, ఇటీవల సైబర్ మోసగాళ్లు దీన్ని దుర్వినియోగం చేస్తున్నారు. దీంతో నకిలీ పేమెంట్ రిక్వెస్ట్‌లు పంపి, వినియోగదారులకు తెలియకుండానే లావాదేవీలు జరుపుతున్నారు. ఇక,చీూజI ఇప్పటికే ట్రాన్సాక్షన్ పరిమితిని రూ. 2 వేలకు తగ్గించినప్పటికీ, మోసాలు తగ్గకపోవడంతో.. కస్టమర్ల భద్రత కోసం, యూపీఐపై నమ్మకాన్ని కాపాడుకునేందుకు ఈ ఫీచర్‌ను దశలవారీగా నిలిపివేయాలని ప్లాన్ చేస్తుంది. అయితే, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, స్విగ్గీ, ఐఆర్‌సిటిసి లాంటి ప్లాట్‌ఫారమ్‌లు ఉపయోగించే మెర్చంట్ కలెక్ట్ రిక్వెస్ట్‌లు మాత్రం కొనసాగుతుందని వెల్లడిరచింది. వీటికి వినియోగదారుల ఆమోదం, యూపీఐ పిన్ తప్పనిసరి చేసింది. అయితే, ఇక నుంచి మీరు డబ్బులు పంపించాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి, లేదా రిసీవర్ యూపీఐ ఐడీ / ఫోన్ నెంబర్ నమోదు చేసి, పిన్ ద్వారా లావాదేవీలు జరపాల్సి ఉంటుంది. కాగా, అక్టోబర్ 1వ తేదీ నుంచి ఫ్లీజ్ పే మీ రిక్వెస్ట్ స్నేహితులకు లేదా కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉండదు. అయితే, వినియోగదారులు ఈ మార్పులను గుర్తు పెట్టుకోవాల్సి ఉంది. ముఖ్యంగా, మీ ఫోన్‌ను ఇతరులకు ఇచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎందుకంటే అది మోసాలకు దారి తీసే అవకాశం ఉంది.




# కొత్త పెట్టుబడులు ఈటీఎఫ్ మార్గంలో




దీర్ఘకాలంలో సంపదను సృష్టించాలనుకునే వారు ఎక్కువగా ఎంచుకునేది ఇదే. మదుపు చేసి, కొన్నాళ్లపాటు వేచి చూసే మదుపదారులు.. అప్పటికప్పుడే లాభాలు రావాలనుకునే ట్రేడర్లు అందరూ మంచి లాభాల కోసమే ప్రయత్నిస్తుంటారు.ఇటీవలి కాలంలో చాలామంది తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటూ పెట్టుబడులు పెడుతున్నారు. కొత్త మదుపరులు నేరుగా ఈక్విటీల్లో మదుపు చేయాలంటే.. ఎంతో అవగాహన అవసరం. కాస్త అనుభవం వచ్చే వరకూ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న మరో మార్గం ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (ఈటీఎఫ్).కొవిడ్ అనంతరం భారతీయ మదుపరుల ఆలోచనా విధానం మారిందనే చెప్పొచ్చు. 2020లో దాదాపు 4 కోట్ల వరకూ ఉన్న డీమ్యాట్ ఖాతాలు.. 2025 నాటికి సుమారు 20 కోట్లకు చేరుకున్నాయి. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేస్తున్న వారి సంఖ్యా తక్కువేమీ కాదు. ఎప్పటికప్పుడు ఫండ్లలోకి పెద్ద మొత్తంలో పెట్టుబడులు ప్రవహిస్తున్నాయి. ఒకప్పుడు పెట్టుబడులు ప్రథమ శ్రేణి నగారాల నుంచే వచ్చేవి. ఇప్పుడు రెండు, మూడో శ్రేణి నగరాలు, చిన్న పట్టణాల నుంచీ మదుపరులు పెట్టుబడులు పెడుతున్నారు. ఈక్విటీ మార్కెట్లో హెచ్చు తగ్గుల ప్రభావం తగ్గించుకొని, మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే.. కొత్త మదుపరులు నేరుగా ఈక్విటీల్లో మదుపు చేయకుండా ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లను (ఈటీఎఫ్) పరిశీలించవచ్చు. ఈటీఎఫ్‌లు మ్యూచువల్ ఫండ్ల మాదిరిగానే పనిస్తాయి. కానీ, ఇవి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదవుతాయి. సాధారణంగా చాలా ఈటీఎఫ్‌లు సూచీల ప్రామాణికంగానే పనిచేస్తాయి. వీటిని ఇండెక్స్ ఫండ్లుగానూ చెప్పొచ్చు. ఇందులో స్టాక్ మార్కెట్ ఆధారంగా, కొన్ని బాండ్ మార్కెట్, మరికొన్ని బంగారం ఇండెక్స్ ఆధారంగా ఉంటాయి. సూచీల ఆధారంగా పనిచేస్తాయి.. కాబట్టి, ఫండ్లు అన్నీ దాదాపుగా ఒకే విధమైన రాబడినిస్తాయి. ఉదాహరణకు నిఫ్టీ 50 ఇండెక్స్ ఈటీఎఫ్‌నే తీసుకుంటే.. నిఫ్టీ సూచీలోని 50 షేర్లలోని నిష్పత్తి ప్రకారం ముదుపు చేస్తుంది. అంటే, నిఫ్టీ సూచీ ఇచ్చే రాబడులను ఈ ఫండ్ ప్రతిబింబిస్తుంది. బీఎస్ఈ 500 ఈటీఎఫ్.. 500 కంపెనీల్లో మదుపు చేస్తుంది. అంటే, ఈ 500 కంపెనీలను ఎంచుకునే బదులు బీఎస్ఈ 500 ఈటీఎఫ్‌లో మదుపు చేస్తే చాలన్నమాట. ఈటీఎఫ్‌లో మదుపు చేయడం ద్వారా నేరుగా ఈక్విటీ మార్కెట్ లాభాలను సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. ఈటీఎఫ్‌లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడ్ అవుతాయి. కాబట్టి, ఎప్పుడు కావాలంటే అప్పుడు కొనొచ్చు. విక్రయించొచ్చు. పైగా తక్కువ ఖర్చుతో ఈక్విటీల్లో మదుపు చేసే వీలు కల్పిస్తాయి. మీ డీమ్యాట్ ఖాతా నుంచి లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. కొత్త మదుపరులు తమ పెట్టుబడుల్లో వైవిధ్యం ఉండేలా చూసుకునేందుకు వీటిని వినియోగించుకోవచ్చు. నేరుగా ఈక్విటీల్లో మదుపు చేస్తే వచ్చే నష్టభయం వీటిలో అంతగా ఉండదు.

# ఫుడ్ డెలివరీ రంగంలో కొత్త పోటీదారు

దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫుడ్ డెలివరీ రంగంలోకి కొత్త పోటీదారు అడుగుపెట్టింది. బైక్ టాక్సీ సేవలకు పేరుగాంచిన రాపిడో, ఇప్పుడు రాపిడో ఓన్లీ అనే ప్రత్యేక ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ అనే యాప్‌ను ప్రారంభించింది.బుధవారం ఈ యాప్‌ను అధికారికంగా లాంచ్ చేస్తూ, తొలి దశలో బెంగళూరులో సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ర్యాపిడో ఓన్లీ సేవలు ప్రారంభ దశలో బైరసంద్ర, తవరేకేరీ, మడివాలా లేఅవుట్, హోసూర్‌సర్జాపుర రోడ్, కోరమంగళ ప్రాంతాల్లో టెస్టింగ్ రూపంలో అందుబాటులో ఉంటాయి. ఈ సేవలను అమలు చేయడానికి ర్యాపిడో జ్‌తీశ్రీఇ టెక్నాలజీస్ పేరుతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. కంపెనీ ప్రకారం, ర్యాపిడో ఓన్లీ డెలివరీ ఛార్జీలు ప్రస్తుతం మార్కెట్‌లో అగ్రస్థానంలో ఉన్న జొమాటో, స్విగ్గీ కంటే సుమారు 15% తక్కువగా ఉంటాయి. అదేవిధంగా రెస్టారెంట్లపై ఎక్కువ కమీషన్ వసూలు చేయకుండా, స్థిరమైన తక్కువ ఫీజుతో సేవలను అందించనున్నట్లు తెలిపింది. Raజూఅసశీ వాషఅశ్రీవ యాప్ ఇప్పటికే గూగుల్ ప్లే స్టోర్లో అందుబాటులో ఉంది. ర్యాపిడోకు ప్రస్తుతం ఉన్న 10 మిలియన్ వాహనాలను ఈ సేవలకు వినియోగించనుంది. సమయాన్ని, ఖర్చును తగ్గించేందుకు సమీప ప్రాంతాల ఆర్డర్లను మాత్రమే డ్రైవర్‌లకు కేటాయించే విధానం అమలు చేయనుంది.




# జాతీయ కరాటే పోటీల్లో కాంస్యం పతకం సాధించిన అక్షయ

## దక్షిణ భారత స్థాయిలో స్వర్ణం

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** హనుమకొండలోని సెయింట్ పీటర్స్ (ఎడ్యు సీబీఎస్ఈ) సీనియర్ సెకండరీ స్కూల్ 7వ తరగతి విద్యార్థిని అలకుంట అక్షయ కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఢిల్లీలోని టాకటోరా ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 19వ ఇండిపెండెన్స్ కప్ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఆమె కాంస్య పతకాన్ని దక్కించుకుంది.
అదేవిధంగా ఖమ్మంలో జరిగిన దక్షిణ భారత స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లోను అక్షయ స్వర్ణ పతకం సాధించి రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకొచ్చింది.
అక్షయకు కరాటేలో ఉన్నత స్థాయి ప్రదర్శన సాధించేందుకు కోచ్ పాలకుర్తి పాపయ్య శిక్షణనందించారు. అక్షయ విజయాలతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.






Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in